అకాల వర్షం.. దెబ్బతిన్న పంటలు



అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం మండలంలో అకాల వర్షానికి నేలకొరిగిన జొన్న పంట



రామాయంపేట(మెదక్): దంతేపల్లి తండాలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

అల్లాదుర్గం(మెదక్): అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. భారీ వడగండ్ల వానకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. ఈ సంఘటన ఆదివారం అల్లాదుర్గం మండలంలో చోటు చేసుకుంది. శనివారం రాత్రి గడిపెద్దాపూర్ గ్రామంలో భారీ వడగండ్ల వాన కురిసింది. జొన్న పంట నేల కొరిగింది. టమాట, వంకాయ, కూరగాయ పంటలు సహితం దెబ్బతిన్నాయి. గ్రామ శివారులో వడగండ్లకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి.

రేగోడ్ మండలంలో..

రేగోడ్(మెదక్): మండలంలో రెండు రోజులుగా అడపా దడపా వర్షం కురుస్తోంది. 6.2 ఎంఎం వర్షపాతం నమోదు అయినట్లు ఏఓ జావిద్ ఆదివారం తెలిపారు. మండలంలో ఎలాంటి పంట నష్టం జరగలేదని, విచారణ చేపడుతున్నామని చెప్పారు.

50 ఎకరాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న

రామాయంపేట(మెదక్): శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మండలంలో మొక్కజొన్న పంట దెబ్బతిన్నది. మండల పరిధిలోని 37.4 మి.మీటర్ల మేర వర్షపాతం నమోదైంది. భారీ వర్షంతో మండలంలోని కాట్రియాల, దంతేపల్లి, పర్వతాపూర్, గిరిజన తండాల్లో 50 ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులు నష్టపోయారు. తాము క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ పేర్కొన్నారు. పంట నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు విజ్ఞప్తిచేశారు.



అల్లాదుర్గం: గడిపెద్దాపూర్‌లో వడగండ్ల వానకు ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

క్లుప్తంగా

సత్యనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవాలు



కౌడిపల్లి(నర్సాపూర్): వెంకటాపూర్(ఆర్)లో పూజలు చేస్తున్న సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్(ఆర్)లోని శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం గ్రామ పురోహితుడు బాపుశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్‌గుప్తా, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వాల్ క్లాక్‌లు బహూకరణ



వాల్ క్లాక్‌లు అందిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠానికి పూర్వ స్నేహితులు వాల్ క్లాక్‌లు ఆదివారం బహూకరించారు. శివ్వంపేట ఉన్నత పాఠశాలలో 1991 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆలయానికి రెండు పెద్ద వాల్ క్లాక్‌లు గ్రామ అర్చకుడు పురుషోత్తమశర్మ, ఆలయ అర్చకుడు సంతోష్‌శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వామిగౌడ్, నర్సింలు, కృష్ణ, సుదర్శన్, మహేశ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కూచారంలో స్వచ్ఛభారత్



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న యువత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్‌యూత్ రవారం స్వచ్ఛభారత్ చేపడుతున్నారు. ఆదివారం 257వ వారం స్వచ్ఛభారత్ చేపట్టి పలు వార్డుల్లో ప్లాస్టిక్, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం మొక్కల పాదులను శుభ్రం చేసి, నీటిని పోశారు. గ్రామ యువకులకు చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'చలో దుబ్బాక విజయవంతం చేయాలి'



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): చలో దుబ్బాక కార్యక్రమం విజయవంతం చేయాలని బీజేపీ దుబ్బాక నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్ అన్నారు. చేగుంటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యతిరేకంగా దుబ్బాకలో సోమవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలో దీక్షతో నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీజేపీ బాధ్యులంతా దుబ్బాకకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్, పట్టణ అధ్యక్షుడు సాయిరాజ్, రైతు సంఘం నాయకులు రఘుపతి, చందు, హరిశంకర్, రఘువీర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంకాపూర్ గ్రామ అధ్యక్షుడి మృతి



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పాపోళ్ల పోచం(35) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గత కొంతకాలంగా పార్టీ గ్రామమాధ్యక్షుడిగా కొనసాగుతున్న పోచంకు భార్య లక్ష్మి, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత, నార్సింగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తిరుపతిరెడ్డి, ఎంపీపీ, సర్పంచ్, మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబానికి ఆర్థి కసాయం అందజేశారు. ఆదివారం గ్రా మంలో జరిగిన అంత్యక్రియలు నిర్వహించారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ కాపీ అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామకు చెందిన నర్సింలు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆయనకు చికిత్స కోసం రూ.లక్ష విలువ చేసే ఎల్‌ఓసీ(లేటర్ ఆఫ్ క్రెడిట్) అందజేశారు. ఈమేరకు ఆదివారం ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని తన స్వగృహంలో బాధిత కుటుంబానికి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నందిగామ ఎంపీటీసీ లద్ద సురేశ్, ఉపసర్పంచ్ గెల్లు రాజం, కల్వకుంట సహకార సంఘం చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, నందిగామ మాజీ సర్పంచ్ సంగుస్వామి, నాయకులు రాజగోపాల్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

24న శివ్వంపేట మండల సర్వసభ్య సమావేశం

శివ్వంపేట(నర్సాపూర్): ఈ నెల 24న శివ్వంపేట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తెలిపారు. శుక్రవారం ఉదయం 11:30 గంటలకు జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని సూచించారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



నర్సాపూర్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



తూప్రాన్ పట్టణంలో..

నర్సాపూర్: నర్సాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1976 – 77 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమ్మేళనం ఏర్పాటు చేసి అప్పట్లో తమకు బోధించిన ఉపాధ్యాయులు గోపి, పూర్ణయ్య, నారాయణరెడ్డి, రాములు, శివప్రసాద్, రుకమ్మయ్య తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మండల మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పెంటారెడ్డి, కృష్ణమూర్తి, సరల, చంద్రకళ, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి ఉన్నత పాఠశాలలో 1997 – 98 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం దొంతిలోపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల అనంతరం కలుసుకున్న వారందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులు రాంచంద్రం, కృష్ణయ్య, ఫసియోద్దీన్, నిజాంషరీఫ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరేష్, వెంకటేష్, వరుణ్, కొండల్‌రెడ్డి, ప్రవీణ్, హేమలత, ప్రసన్న తదితరులు ఉన్నారు.

తూప్రాన్: పట్టణంలోని చిల్డ్రన్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన 1993 – 94 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం గురువులు వరప్రసాదం, మోజేస్‌లతో పాటు తదితరులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్, నాగేశ్, నరేశ్, వీరేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కౌడిపల్లి(నర్సాపూర్): మడలంలోని రాయిలాపూర్‌లో లబ్ధిదారులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆదివారం గ్రామానికి వచ్చిన సందర్భంగా వనం చంద్రశేఖర్‌రెడ్డికి రూ. 36వేలు, గంగనోళ్ల కిష్టమ్మకు రూ. 16వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్నివర్గాల వారిని ఆదుకుంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖులు, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాగ్సాన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, తునికి నల్లపోచమ్మదేవి డైరెక్టర్ సంతోష్‌కుమార్, మాజీ సర్పంచ్ శంకరయ్య, మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న సునీతారెడ్డి

ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న భక్తులు



కౌడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లిలో శ్రీశీతలామాత సహిత రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ యంత్ర, విగ్రహ ప్రతిష్ఠను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పట్లోరి బాలకృష్ణారావు, రాధ దంపుతులు పట్లోరి ఫౌండేష్ ఆధ్వర్యంలో ఆలయాలను నిర్మించి, ప్రతిష్ఠోత్సవాలు చేశారు. గ్రామ పురోహితులు రాజమౌళిశర్మ, మెట్టురాములు శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు, నిర్వహించి దేవతామూర్తుల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజినీ సుధాకర్, ఎంపీటీసీ శివ్వయ్య, పట్లోరి తిరుపతిరావు, హిమాద్రిరావు, మాజీ సర్పంచ్ సత్యంగౌడ్, నాయకులు శ్రీనివాసరావు, సుధకార్, శ్రీనివాస్, రామకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాయిలాపూర్‌లో నల్లపోచమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ

మండలంలోని రాయిలాపూర్‌లో శ్రీనల్లపోచమ్మ దేవి యంత్ర, విగ్రహ ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామ పురోహితులు ఉమాశంకరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరగగా సర్పంచ్ శేఖులు దంపతులు పూజలు నిర్వహించగా, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ఒలంపియాడ్ టెస్ట్

సిద్దిపేటజోన్: ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రతిభ కళాశాలలో సెమీ ఒలంపియాడ్ టెస్ట్ నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిరాం హాజరై పరీక్షా పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు పోకల సంతోష్‌కుమార్, సంజీవరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన నా బండ ప్రకాష్‌ను ఆయన నివాసంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్ ఆదివారం కలిశాడు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మండల నాయకులు దాసరి నరేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో నేడు మహాధర్నా

గజ్వేల్: తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన డీఎస్సీ–2008 మెరిట్ అభ్యర్థులకు సంబంధించి గతేడాది సెప్టెంబర్ 27న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం డీఎస్సీ–2008 రాష్ట్ర బీఈడీ మెరిట్ క్యాండిడేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి ఫరీద్, గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్‌లు తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. డీఎస్సీ–2008 మెరిట్ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు స్పష్టంగా తీర్పునిచ్చినా, ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని వాపోయారు. ఈ సమస్య తీవ్రతను చాటేందుకే గజ్వేల్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

గజ్వేల్‌రూరల్: రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆరోపించారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఒకే ఒక్క నోటిఫికేషన్ విడుదల చేసినా ప్రశ్నాపత్రం లీకేజీతో బంగారు భవిష్యత్‌పై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత అయోమయంలో పడిపోయిందన్నారు. పేపర్ లీకేజీకి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపాల్‌రావు, మండల శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఉమామహేశ్వర ఆలయ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

కొండపాక(గజ్వేల్): మంచిని ధైర్యంగా ఆచరించడమే దైవ తత్వమని పీఠాధిపతులు మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్వామికి భక్తులు అభిషేకాలు చేశారు. అనంతరం హోమం నిర్వహించారు. మాధవానంద సరస్వతీ స్వామికి పాదపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

దుబ్బాకటౌన్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ప్రభాకర్, నాగరాజు, పాపయ్య, జానీ, మల్లయ్య, భూషణం, తదితరులకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సతీశ్‌రెడ్డి, తదితరులున్నారు.

నీటి సమస్య పరిష్కరించండి



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న తండావాసులు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని బిక్యా పంచాయతీ నాను తండాలో తాగునీటి ఎద్దడి నెలకొంది. నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ తండా వాసులు ఖాళీ బిందెలతో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. రక్షితవాటర్ ట్యాంక్‌కు సంబంధించి బోరు మోటార్ కాలిపోయింది. దీంతో పాటు మూడు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదని తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తండాలో నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం గురించి పంచాయతీ కార్యదర్శి నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా, మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించి మోటార్ కాలిపోవడంతో ఆటంకం ఏర్పడిందని తండాలో ఉన్న రెండు సింగిల్ ఫెజ్ మోటార్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు.

దూరవిద్యతో బంగారు భవిష్యత్

ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వెంకటస్వామి

పాపన్నపేట(మెదక్): చదువు మధ్యలో మానేసిన వారికి దూర విద్య బంగారు భవిష్యత్ నిలుస్తుందని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వెంకటస్వామి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏప్రిల్ చివరి వారంలో ఓపెన్ పరీక్షలుంటాయని చెప్పారు. విద్యార్థులు తప్పకుండా తరగతులకు హాజరు కావాలని కోరారు. అభ్యాసకులు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం వెంకటేశం, ఓపెన్ స్కూల్ ఇన్‌చార్జ్ వీరేశం, సుభాష్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటస్వామి

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నర్సాపూర్: మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం నర్సాపూర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, మండలాధ్యక్షుడు మల్లేశ్, పట్టణాధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, రవీందర్‌గౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, ఎంపీటీసీ నాగులు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, నాయకులు కుమార్, అల్లాడి వెంకటేశ్, హరి, చాకలి వెంకటి, పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోతరాజ్ రమణ, కాంగ్రెస్ కార్యకర్తలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు ఘూడ్ ధన్‌సింగ్, వెల్మకన్న మాజీ సర్పంచ్ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ పాషా, సాహెబ్ పాషా, వెంకట్రాములు, రమేశ్, నర్సింలు, పర్వతాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేట(మెదక్): పట్టణంలో..

నిజాంపేట(మెదక్): మండలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిలో మండలశాఖ అధ్యక్షుడు లింగంగౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, నాయకులు పంజా మహేందర్, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు వినోద్, ఇతర నాయకులు రాజయ్య, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.